www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | ఆదివారం 04, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 224 | పేజీలు: 08 | వెల: 5/-



హైదరాబాద్: పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

## బీఆర్ఎస్ పాలకులే తెలంగాణ జల ద్రోహులు

### బిఆర్ఎస్ హయాంలో ఏపి కృష్ణాజలాల జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టీఎంసిల నీరు తరలించుకుపోయిన ఏపీ
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సీఎం కేసీఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ : మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ హయాంలోనే ఏపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై

మిగతా 2లో..

## సభలోకి రాము అనడం చట్టసభలను అవమానించడమే...

- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): వలసల జిల్లా, పాలమూరు బిడ్డగా కరువు కష్టాలు, పేదరికం ఎలా ఉంటుందో నాకు పూర్తిగా తెలుసు... తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, ఇందుకు కాంగ్రెస్ కారణమని కెసీఆర్ విమర్శించారు... గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఎలా ఉపయోగపడతాయో, ఈ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై తన అనుభవంతో సూచనలు ఇస్తారని అనుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

శాసనసభలో సీఎం మాట్లాడుతూ అందుకే కృష్ణా జలాలపై ఒకరోజు, గోదావరి జలాలపై ఒకరోజు సభలో



చర్చిద్దామని ఆహ్వానించాం... ఈ శాసన సభకు ఒక పవిత్రత ఉంది. ఈ సభలో జరిగే చర్చలను, విషయాలను, అందులోని వాస్తవాలను ప్రజలు

మిగతా 2లో..

## పేదలకు అండగా సర్కార్..

- అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
- అసెంబ్లీలో డిప్యూటి సీఎం భట్టి వెల్లడి

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది



శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

మిగతా 2లో..



## అడ్డగోలుగా హైదరాబాద్ విభజన

- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని
- దమ్ముంటే హైదరాబాద్ పేరు మార్చాలని డిమాండ్

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ మహా నగరాన్ని అడ్డగోలుగా విభజిస్తున్నారని అసెంబ్లీలో బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గూగల్ మ్యాప్ ఆధారంగా హైదరాబాద్‌ను విభజించినట్లు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేపీ వివేకానందతో కలిసి తలసాని మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కానీ ఎంతో చరిత్ర ఉన్న సికింద్రాబాద్‌ను ఇష్టమొచ్చినట్లు విభజిస్తున్నారని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఇతరత్రా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రకటించారు. మద్దతిచ్చే పార్టీలతో కలిసి నిరసన తెలుపుతామని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

- సవరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ
- బిల్లుల ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్ట పరంగా అర్హత సాధించారు.

మిగతా 2లో..



## ఆనాడు విపక్షంలో అన్నదేమిటి.. ఇప్పుడు చేస్తున్నదేమిటి..?


- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా
- నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు

హైదరాబాద్,జనవరి3 (వార్త వేదిక సూర్య): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ



ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ

మిగతా 2లో..



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని

మిగతా 2లో..

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే..!

- అయినా పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి
- జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు

సూర్యాపేట,జనవరి3 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు.

మిగతా 2లో..



## కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత

- స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన

జగిత్యాల,జనవరి3 (వార్త వేదిక సూర్య): కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప

మిగతా 2లో..







## మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

- ఆయుధాలు, డబ్బును అప్పగించిన మావోయిస్టులు
- డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగుబాటు

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనేతలు లొంగుబాటు

మిగతా 2లో..

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం

2లో..

## అందెశ్రీ కుటుంబానికి అండ

- కొడుకుకు ప్రభుత్వం ఉద్యోగం
- అసెంబ్లీలో సవరణ బిల్లు ప్రవేశపెట్టిన భట్టి

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి

మిగతా 2లో..



## కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

- మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు
- ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళా కోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

### ఎదురు కాల్పుల్లో 12 మంది నక్సల్స్ హతం

**రాయపూర్,జనవరి3(వార్త వేదిక సూర్య):** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపూర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే..!

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అన్ని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్టిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాలని కవిత కోరారు.

## కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది‘ అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

## ఆనాడు విపక్షంలో అన్నదేమిటి.. ఇప్పుడు చేస్తున్నదేమిటి..?

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.




## ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి

**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని సదర్శాపురం గ్రామంలో శనివారం విషాదకర ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన తుంగపాటి యాకరాజు (38) , పొలంలో దున్నే పనిలో ఉన్న సమయంలో ట్రాక్టర్ దిగబడింది. దాన్ని బయటికి తీసే ప్రయత్నంలో ట్రాక్టర్ అదుపు తప్పి వెనక్కి తిరగబడటంతో, కల్టివేటర్ మధ్యలో ఇరుక్కొని యాకరాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటన సమాచారం అందుకున్న స్థానికులు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని గుండెలు అవిరిసెల విలపించారు.. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఈ ప్రమాదంతో కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది.ఈ ఘటనపై పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, విచారణ ప్రారంభించారు.

# అరులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరారు. రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని.. తమ ప్రభుత్వంలో భేషజాలకు వెళ్లకుండా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది లబ్దిదారులను గుర్తించామని.. ఆగిపోయిన ఇళ్లకు నిధులిచ్చి పూర్తీ చేస్తున్నామని అన్నారు మంత్రి పొంగులేటి గత పాలకులు పదేళ్లు కమిషన్ల కోసమే పనిచేశారని.. పదేళ్లలో ఇళ్ళు పూర్తీ చేసి ఉంటే పేదలకు ఇబ్బంది ఉండేది కాదని అన్నారు పొంగులేటి.పదేళ్లు కమిషన్లు తీసుకొని అరకొర ఇళ్ళు ఇచ్చారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక చెంచులందరికీ మొదటి విడతలోనే ఇళ్ళు మంజూరు చేశామని అన్నారు పొంగులేటి. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు గుర్తిస్తున్నామని అన్నారు.పేదల ఆత్మగౌరవానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణంలో రాజీపడం అని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని పొంగులేటి అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి, రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అడ్డగోలుగా హైదరాబాద్ విభజన

(మొదటి పేజీ తరువాయి)

టెక్నికల్ స్టడీ లేకుండానే ప్రాంతాలను విభజిస్తున్నారని అన్నారు. జంట నగరాల ఉనికి లేకుండా కుట్ర చేస్తున్నారని తలసాని ఆరోపించారు. సికింద్రాబాద్ చరిత్రను, సంస్కృతిని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధైర్యం ఉంటే హైదరాబాద్ పేరు మార్చి చూడమని సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. మహానగర విభజన పై కాంగ్రెస్ నాయకులకు కనీసం అవగాహన లేదని తలసాని విమర్శించారు. డివిజన్లను కూడా సరిగా విభజించలేదని అన్నారు. 24 నియోజకవర్గాలు ఉన్న మహానగరాన్ని విభజిస్తున్నప్పుడు ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదని తెలిపారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం బిఆర్ఎస్ హయాంలో 150 డివిజన్లు చేశామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహానగరాన్ని ఇష్టమొచ్చినట్లు విభజిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ పనుల కోసం ప్రజలు నగరం మొత్తం తిరిగే పరిస్థితి తీసుకొస్తున్నారని తెలిపారు.

దీనిపై చట్టపరంగా, న్యాయ పరంగా పోరాడతామని తెలిపారు. అసెంబ్లీలో కూడా ఇష్ట మొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఎంతోమంది ముఖ్య మంత్రులను, స్పీకర్లను చూశాం.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రి, స్పీకర్‌ను చూడలేదని అన్నారు. స్పీకర్ కనీసం ప్రతిపక్ష సభ్యుల వైపు చూడటం లేదని మండపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడడం ప్రతిపక్ష పార్టీ పని అని.. కానీ ప్రతిపక్ష పార్టీని స్పీకర్ నిలువరిస్తున్నారని అన్నారు. గంటన్నర పాటు రేవంత్ రెడ్డి బూతు పురాణం మాట్లాడుతున్న స్పీకర్ అడ్డు చెప్పలేదని మండిపడ్డారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కూడా వత్తాసు పలికేలా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేదని విమర్శించారు. అందరి అభిప్రాయాలు తీసుకుం టామని చెబుతూనే అభిప్రాయం చెప్పకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.

# పేదలకు అండగా సర్కార్..

(మొదటి పేజీ తరువాయి)

గృహజ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు- చేర్పులకు ప్రజాపాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధి చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

## సభలోకి రాము అనడం చట్టసభలను అవమానించడమే...

(మొదటి పేజీ తరువాయి)

సంపూర్ణ విశ్వాసంతో నమ్ముతారు. ఎందుకంటే... ఇక్కడ అబద్దానికి ఆస్కారం లేదు. మాటల గారడిలకు స్థానం లేదు. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలే తప్ప రాజకీయ ప్రయోజనాలకు ఇది వేదిక కాబోదు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ప్రాతినిధ్యానికి ప్రతిరూపం ఈ సభ.

ఈ సభలో మాట్లాడే ప్రతిమాట రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉంటుందన్న నమ్మకం ప్రజల్లో ఉంటుంది.

గడచిన రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రావడం లేదు. సభకు రండి అని నేను పదే పదే విజ్ఞప్తి చేశా. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది అని చెప్పుకునే ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రాలేదు.

సభలోకి రాము, చర్చలో పాల్గొనం అని హరీష్ రావు మాట్లాడటం చట్టసభలను అవమానించడమే. మీరు సభ పెట్టండి మీ బట్టలు ఒడదీస్తామన్నారు. తోలు తీస్తామని కేసీఆర్ మాట్లాడారు. వారు సభలో చర్చలో పాల్గొని ఉంటే? ఎవరి బట్టలు ఎవరు ఊడదీస్తారు.. ఎవరి తోలు ఎవరు తీస్తారు అనేది తెలంగాణ ప్రజలకు తెలిసేది.

## అందెశ్రీ కుటుంబానికి అండ

(మొదటి పేజీ తరువాయి)

వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో శనివారం బిల్లు ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. 1994 చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం 7991 మంది తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు మల్లు భట్టి విక్రమార్క. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 573/225, 1.1.1995కి ఇది విరుద్ధమని చెప్పుకొచ్చారు. వెనుక తేదీ నుంచి రెగ్యులరైజ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై రూ.20వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. ఏపీలో ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ప్రాస్పెక్టివ్‌గా చట్ట సవరణ చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం 25.11.2025న ప్రాస్పెక్టివ్ రెగ్యులరైజేషన్ కోసం ఆర్డినెన్స్ 88 తెచ్చిందని తెలిపారు. ఈ ఆర్డినెన్సును బిల్ నంబర్ 7ద్వారా సభ ఆమోదం కోరుతున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్‌ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెణ, యూఎస్ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం

కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. ఒఓఖీ 8, నాలుగు బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, మిగతా సభ్యులకు రూ.లక్ష రివార్డు ఉంది. రూ.1.80 కోట్ల రివార్డు లొంగిపోయిన మావోయిస్టులకు అందిస్తాం. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ సమాచారం ప్రకారం ప్రస్తుతం తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మిగిలి ఉన్నారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని కోరుతున్నాం అని డీజీపీ తెలిపారు.

# బీఆర్ఎస్ పాలకులే తెలంగాణ జలద్రోహులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు.

తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎం సీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిం దని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయిం చాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉనన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు.

కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

## నాడు సమస్యను చూశాడు.. నేడు పరిష్కారం చేశాడు

**గ్రామ అభివృద్ధే ప్రజా శ్రేయస్సు కోసం కలిసికట్టుగా పనిచేస్తా సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్.**

**బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్‌పై ప్రశంసల జల్లులు.**



**గుండాల వార్తవేదిక సూర్య జనవరి 03:** బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజల అవసరాలను గమనించి, మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా నిరూపిస్తున్న నాయకుడిగా సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ గ్రామంలో విశేష గుర్తింపు పొందు తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి తెలుసుకొని, వాటికి తక్షణమే పరిష్కారాలు చూపడంలో ఆయన ముందుంటున్నారు.

దుర్గమ్మ గుడి సమీపంలో ఉన్న గ్రామపంచాయతీ బోర్‌కు సంబంధించిన కొత్త మోటార్‌ను కొనుగోలు చేయించి, ఎన్నాళ్ళుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చారు.తాగునీరు వంటి మౌలిక సదుపాయాల విషయంలో ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ప్రజల మాటను శ్రద్ధగా విని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్క రించే నాయకత్వ గుణాలు సర్పంచ్ గారిలో స్పష్టంగా కని పిస్తాయి. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలనను అందిస్తూ, ప్రతి పనిలోనూ నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి పనులను నిరంతరంగా కొనసాగి స్తున్న నాయకుడిగా సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ గారి సేవలు గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

### జేతురాం తండ గ్రామపంచాయతీలో

## శ్రమదాన కార్యక్రమం

**గుండాల వార్తవేదిక సూర్య 03 జనవరి:** స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా జేతురం తండా గ్రామపంచాయతీ లో శ్రమదానం కార్యక్రమన్నీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మరియు ఉప్ప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి, మన ఇల్లు ఏ విధంగా అయితే శుభ్రం చేసుకుంటామో మన గ్రామాన్ని, మన వీధిని మన చుట్టూ పరిసరాలని, కూడా అలాగే పరిశుభ్రం చేసుకోవాలనీ గ్రామంలోని ప్రజలు మరియు యువకులతో కలిసి ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.








## ప్రేమావతిపేట్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రేమావతిపేట్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్ పాఠశాలకు మహనీయుల ఫొటో లను విరాళంగా అందజేశారు. జయంతి కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే పేద మహిళలకు విద్యాబుద్ధులు నేర్పిన విధానం, విద్య కోసం ఆమె చేసిన సేవలను వివరించారు. అలాగే పేద విద్యార్థుల కోసం తాను చేసిన సేవా కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. మల్లేష్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం, టి. భవాని దాస్, మధుసూదన్ రెడ్డి, మురళి, గోల్కొండ నాని, ఎడ్లకాడి చంద్రశేఖర్, సాయికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో భారత తొలి మహిళా ఉపాధ్యాయిని, మాతృమూర్తి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు



గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సమాజంలోని అంధకారాన్ని పారద్రోలి, మహిళల జీవితాల్లో అక్షర కాంతులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్య కోసం ఆమె చేసిన పోరాటం మరువలేనిదని, నేటి తరానికి ఆమె ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మరియు ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బొమ్మరాజు నర్సింహా, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చెడం వెంకటరమణ, కాలనీ వాసులు పవన్ యాదవ్, స్వామి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ ఆర్కేపురం పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**సికింద్రాబాద్, జనవరి 03(వార్త వేదిక సూర్య):** మండల ప్రజా పరిషత్ ఎంపిపిఎస్ ఆర్కేపురం ప్రభుత్వ పాఠశాలలోని శనివారం స్థానిక హెడ్ మాస్టర్ బి.కల్పన అధ్వర్యంలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ బి.కల్పన మాట్లాడుతూ... మహిళల హక్కులకు నిజమైన మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే. ఆమెను స్మరించుకుంటూ.. ఆమె చూపించిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఎస్జీటీ సయ్యద్ రూహి తదితరులున్నారు.

## ఘనంగా కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలు

**- హాజరైన బీఆర్ ఎస్ శ్రేణులు.**

**యాదగిరిగుట్ట, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలను పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద శనివారం ఘనంగా జరి పారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన కేక్‌ను అభిమానులు, కార్యకర్తలు, సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు, నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు.








# టీఎస్‌యూటీఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

### ఉపాధ్యాయులు-ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : టీఎస్‌యూటీఎఫ్ నేతలు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన రాజేంద్రనగర్ మండల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జడ్పీ హైస్కూల్, పద్మశాలిపురం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సంఘ నాయకులు, ఉపాధ్యాయులు హాజరై య్యారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు దోసాలు నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, బకాయిలను తక్షణమే చెల్లించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. అలాగే, ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలు (డీఏ) ను వెంటనే విడుదల చేయాలని,.వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ)ను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని,ప్రస్తుత పెన్షన్ స్కీమ్ (పీఎస్) ను రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించే పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక విధుల్లో ఉన్న ఉపాధ్యాయులను మళ్లీ పరీక్షలకు గురి చేయడం అన్యాయమని పేర్కొంటూ, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా టీఎస్‌యూ టీఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల, డివిజన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని సంఘానికి తమ మద్దతును ప్రకటించారు టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ 2026 ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా పరిషత్ హై స్కూల్ పద్మశాలిపురంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. గోపాల్ నాయక్ మండల అధ్యక్షులు యాదగిరి , ప్రధాన కార్యదర్శి మహేశ్వర్, ఉపాధ్యక్షులు ఎండీ. సాధత్ అలీ, పాఠశాల ప్రధానో పాధ్యాలు రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి..

### బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక

### మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే స్ఫూర్తి!

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** మహిళా విద్యకు మూలస్తంభం, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. ఆనంద్, సీనియర్ జర్నలిస్ట్ వరకాల జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ నాయకులు గోల్కొండ రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఎడ్లకాడి సూర్యం హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే కేవలం ఒక వ్యక్తి కాదని, అణగారిన వర్గాల చదువుల వెలుగు అని కొనియాడారు. నేటి సమాజంలో మహిళలు అత్యున్నత శిఖరాలను. అధిరోహిస్తు న్నారంటే అది సావిత్రిబాయి పూలే నాటిన విద్యా బీజమేనని అన్నారు. చదువుల తల్లి సరస్వతి కంటే సావిత్రి బాయి పూలే అందించిన విద్యా స్ఫూర్తే గొప్పదని వారు అభిప్రాయ పడ్డారు. వేడుకల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను చైతన్య వేదిక ప్రతినిధులు




సన్మానించారు. లాల్‌దర్వాజా వెంకటరమణ ప్రభుత్వ పాఠశాల, మైలార్‌దేవ్‌పల్లి జిల్లా పరిషత్ స్కూల్‌కు చెందిన మెరిట్ విద్యార్థి నులకు అవార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు.చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. విద్యార్థులంతా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహ నీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కే. సుజాత, జనరల్ సెక్రటరీ డి. మాలతి, గ్రేటర్ ప్రెసిడెంట్ వార్త్యా ప్రియాంక, వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, భిక్షపతి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, నాని సాయికృష్ణ, ఉపేందర్ నాయకులు పాల్గొన్నారు.

## అవమానాలను జయించి మహిళల విద్యకు దారిచూపిన సావిత్రిబాయి పూలే : కె. గోపాల్ నాయక్

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పద్మశాలపురంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా అధ్యక్షులు కె. గోపాల్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లా డుతూ, మహిళల విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే చేసిన అపూర్వ సేవలను గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు, కష్టాలను ఎదుర్కొంటూ మహిళల చదువుకు ప్రాధాన్యత చాటి చెప్పిన గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు.

ఆమె అనేక పాఠశాలలను స్థాపించి మహిళలకు విద్యాబాటలు వేసిందన్నారు. పూర్వకాలంలో మహిళలు చదువుకు దూరంగా ఉన్నప్పటికీ, సావిత్రిబాయి పూలే వేసిన బాటలో నడిచి నేటి మహిళలు సమాజంలోని అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.



ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాదత్, కిరణ్, ప్రకాశ్, మాల్‌క్రీడ, శ్రీధర్, రాములు, మణేష్, రాజు, రోజా,



మాధవి, లతీపురసా తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉమాదేవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అవమానాలను జయించి మహిళల విద్యకు దారిచూపిన సావిత్రిబాయి పూలే : కె.గోపాల్ నాయక్

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పద్మశాలపురంలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యా యులు డి.రవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా అధ్య క్షులు కె.గోపాల్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగి ంచారు. ఆయన మాట్లాడుతూ, మహిళల విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే చేసిన అపూర్వ సేవలను గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు, కష్టాలను ఎదుర్కొంటూ మహిళల చదువుకు ప్రాధాన్యత చాటి చెప్పిన గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు.

ఆమె అనేక పాఠశాలలను స్థాపించి మహిళలకు విద్యా బాటలు వేసిందన్నారు. పూర్వకాలంలో మహిళలు చదువుకు దూరంగా ఉన్నప్పటికీ, సావిత్రిబాయి పూలే వేసిన బాటలో నడిచి నేటి మహిళలు సమాజంలోని అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాదత్, కిరణ్, ప్రకాశ్, మాల్‌క్రీడ, శ్రీధర్, రాములు, మణేష్, రాజు, రోజా, మాధవి, లతీపురసా తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉమాదేవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ జండా ఎగరడం ఖాయం

### 13వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చింతకింది కిరణ్

**భూదాన్ పోచంపల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పోచంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పోచంపల్లి మున్సిపల్ 13వ వార్డు ఇన్చార్జి చింతకిందికిరణ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ



మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా పోచంపల్లి మున్సిపాలిటీకి ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం 6 గ్యారంటీలోతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని విమర్శించారు. మహిళలకు రూ.2500, వృద్ధులకు పింఛను 4000, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారము చేనేత కార్మికులకు రుణమాఫీ ఇతర హామీలన్నీ మర్చిపోయారని గుర్తు చేశారు. రాబోయే ఎలక్షన్లలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

# అక్షరాన్ని ఆయుధంగా మలిచిన ధీశాలి సావిత్రిబాయి పూలే

**భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కరిణి సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళా హక్కులకై పోరాడుదాం...**

**- ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు**



**యాదాద్రి భువనగిరి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** అమ్మ నాన్న జన్మనిస్తే ఈ దేశంలో ఉండే ప్రతి ఆడపిల్ల జీవితాన్ని విద్యతో వెలిగించింది సావిత్రిబాయి పూలేనని, అణగారిన వర్గాల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించి ఈ దేశ అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధార పోసిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలపై జరుతున్న దాడులకు, హత్యలకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళల హక్కులకై ఐక్యంగా పోరాడుదామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చినారు.

శనివారం ఐద్వా భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మండలంలోని చీమల కొండూరు గ్రామంలో సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం నాగమణి మాట్లాడుతు పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసునని ఆవేదన వెలిబుచ్చారు. కానీ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు సావిత్రిబాయి పూలేనని అన్నారు. ఆనాడు కులానికి వ్యతిరేకంగా పితృస్వామ్య వ్యవస్థపై తమ కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి అన్నారు. తన యుక్తవయసులోనే శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవతావాది సావిత్రిబాయి పూలే అన్నారు. స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కని అందుకు అందరూ చదువుకోవాలని, అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలేనని అన్నారు. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి పూలే స్ఫూర్తి చాలా గొప్పదని 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి, ఉద్యమాలు కులం, వర్గం, లింగవివక్ష తోకముడవక తప్పలేదు. ఆమె స్ఫూర్తితోనే మన దేశంలో ఆడపిల్లలు అబ్బాయిలతో సమానంగా ఆధునిక విద్య చదువుతూ అన్నింట్లో ముందుండి పార్లమెంటులో, అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులుగా మగవారితో సమానంగా ఉద్యోగాలలో రాణిస్తూ ముందుకు పోతున్నారంటే అందుకు స్ఫూర్తి సావిత్రిబాయి పూలనే అన్నారు.

నేడు దేశంలో మహిళల పైన రోజురోజుకు అనేక రకాలైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఈ దాడులకు వ్యతిరేకంగా నాటి నేటి స్ఫూర్తిదాత సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సంఘటితంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మంగ శ్రీవాణి, ఐద్వా మండల కమిటీ సభ్యురాలు పల్లెర్ల పద్మ, గ్రామ నాయకురాలు రాగుల ఎల్లమ్మ, గౌరమ్మ, లక్ష్మి, జిలకపల్లి సత్తమ్మ, అంగడి పోచమ్మ, బుగ్గ మమత, నారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## పెద్దభావి (చాకంపల్లి) గ్రామ అభివృద్ధికి కృషి

**- సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు**

**గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం పనులు ప్రారంభం**

**మహిళలకు ఇందిరమ్మ చిరల పంపిణి**

**మోటకొండూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** పెద్దభావి (చాకంపల్లి) గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం నూతన పాలక వర్గం కృషి చేస్తుందని గ్రామ సర్పంచ్ ఎర్పుల రజిత శ్రీరాములు అన్నారు. మోటకొండూరు మండలంలోని పెద్దభావి (చాకంపల్లి) గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం పనులను వారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం గ్రామ పాలక వర్గం కృషి చేస్తుందని, గ్రామ అభివృద్ధి కోసం అన్ని పార్టీల వారు అందరం కలసి పని చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నం అని అన్నారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చేపూరి అంజి రెడ్డి,డి ఇ ఇ,ఏఈ, టిఎ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వార్డుసభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న మాటూరులో క్రికెట్ టోర్నమెంట్



**కరపత్రాలు ఆవిష్కరించిన సర్పంచ్ జన్నె సిద్ధులు**

**మోటకొండూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందని మాటూరు సర్పంచ్ జన్నె సిద్ధులు అన్నారు. మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో మాటూరు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించబోతున్న క్రికెట్ టోర్నమెంట్ కర పత్రాన్ని ఆయన యూత్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఎరుకల గణేష్, బైరపాక రవి, జంపాల చందు, బైరపాక సతీష్, మంతపూరి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం సర్పంచ్‌ను ఘనంగా సన్మానించిన ట్రస్మ నాయకులు

**వలిగొండ, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మల్లికార్జున స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొమ్మయిగూడెం సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా శనివారం ట్రాస్మా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షులు పాలకుర్ల వెంకటేశం మాట్లా డుతూ ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మల్లారెడ్డి నేడు గ్రామ సర్పంచ్‌గా గ్రామాన్ని తీర్చిదిద్ద వలసిన అవకాశం దొరికిందని, తీర్చిదిద్దుతారని విశ్వాసం తమకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రట్రాస్మా ఉపాధ్యక్షులు కృష్ణారావు, జిల్లా నాయకులు గురునాథపల్లి మల్లేశం,మండల అధ్యక్షులు కృష్ణంరాజు, ఎండి సయ్యిద్ షమీము, శ్రీనివాస్, ట్రినిటీ స్కూలు ప్రిన్సిపాల్ మంజుల ,గోదాదేవి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**వలిగొండ, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** వలిగొండ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి




సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యా ఉద్యమానికి పునాదులు వేసిన మహోనీయురాలని, సామాజిక సంస్కర్త, ప్రథమమహిళా ఉపాధ్యాయురాలని పలువురు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగంధర్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ప్రజా ప్రనీట్ మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్, డేగల అంజయ్య, సలిగంజి బిక్షపతి, పోలేపాక యాదయ్య, పిట్టల అంజయ్య, గొలుసుల మల్లేష్, శీలం స్వామి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా గరుడసేవ మహోత్సవం

**కోరుట్ల, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో శనివారం పౌర్ణమి పురస్కరించుకొని గరుడసేవ కార్యక్రమాన్ని పట్టణ పురవీధులలో ఊరేగించగా చిన్నారులు మహిళలు మంగళహారతులచే చిన్నారులు స్వామి వార్ల వేషధారణ తో కోలాటాలతో పట్టణమంతా అర్చకులు బీర్నంది నరసింహాచారి వైదిక నిర్వహణలో స్వామివారి గరుడసేవ పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కైంకర్ల దాతలుగా కొత్త రాజు వినోద దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలివేరి విజయకుమార్, చిట్యాల పద్మ, ఈవో విక్రం, జూనియర్అసిస్టెంట్ పెడిపల్లి నరసయ్య తదితరులున్నారు.



## నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్

**ఆత్మకూరు (ఎం), జనవరి 03 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని పల్లెర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా నర్సరీ పనులను సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి ఉపయోగపడే పూల మొక్కలు పండ్ల మొక్కలు పెంచాలని గ్రామాన్ని పచ్చదనంగా ఉంచాలని అన్నారు. అనంతరం పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరచారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కానుకుంట్ల సారయ్య,వార్డు సభ్యులు పొడుగు భార్గవి, కసర బోయిన మమత,అంబోజు కృష్ణ, అంబోజు రాములు,లోడి మణికాంత్, ఎడ్ల జ్యోతి సామ నరేందర్ రెడ్డి,సంగపాక రజిత తాజా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా



గౌడ్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు కూరగంటి శ్రీనివాసులు,పంచాయతి కార్యదర్శి కొల మచ్చుందర్, కారోబార్ నోముల స్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్, మెట్ కానుకుంట్ల దేవయ్య,వాచర్ దండు గోపాల్,గ్రామ పంచాయతి సిబ్బంది పద్మమ్మ,యాదయ్య అనసూర్య, ఉమా, రామనర్సయ్య గ్రామ ప్రజలు ఏనుగు సంజీవరెడ్డి, నర్సిరెడ్డి,సంగపాక రాజు,లోడి మధు, హస్సేన్, పుష్పమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నోముల రజిత యాదగిరికి పద్మశాలి సంఘంచే ఘన సన్మానం

**శుభాకాంక్షలు తెలిపిన తొర్ర విష్ణు నేత**

**ఆత్మకూరు (ఎం), జనవరి 03 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన నోముల రజిత యాదగిరి గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులుగా ,14 వ వార్డు మెంబర్ గా ఎన్నికైన శుభ సందర్భంగా వారిని మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులుగా ఎన్నికైన నోముల రజిత యాదగిరి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. జియో ట్యాగ్ లేని చేనేత కార్మికులకు వెంటనే జియో ట్యాగులు వేయాలని, చేనేత కార్మికుల కుటుంబంలో భార్యకి భర్తకి ఇద్దరికి పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎల గందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రచ్చ లెనిన్, మాజీ అధ్య క్షులు యాదగిరి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎల గందుల మహేష్, మండల ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘం సభ్యులు, చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులతో జీవాలు సురక్షితం

**- సర్పంచ్ ఆకుల శ్రీను**

**మోటకొండూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** నట్టల నివారణ మందులతో జీవాలు సురక్షితంగా ఉంటాయని చాడ సర్పంచ్ ఆకుల శ్రీను అన్నారు. మోట కొండూరు మండలంలోని చాడ గ్రామంలో ఎల్ ఎస్ ఎ లు మహేందర్ యాదవ్, అనిత ల ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల శ్రీను మాట్లాడుతూ నట్టల నివారణ మందులతో జీవాలు సురక్షితంగా ఉంటాయని, పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 1660 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేలిమేల్లి భూమయ్య ,వార్డు మెంబర్లు ఎం మహేష్, ఆర్ శ్రీశైలం ,గొర్ల సంఘం అధ్యక్షులు రాజబోయిన యాదగిరి ,రైతులు ,సిద్ధులు, ఐలయ్య శ్రీశైలం, కృష్ణ, రాములు ,ఎల్లయ్య, సోములు ,ముత్యాలు ,బాల్ నర్సయ్య, వెంకన్న ,ఎమ్ మల్లేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం...

**అడ్డగూడూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** దేశంలో ఉన్న మహిళలు అంటారానితనానికి వివక్షకు గురికాకుండా 1848లోనే మహారాష్ట్రలోని పూణేలో ఓ పాఠశాలలో నెలకొల్పి అనేకమంది విద్య భోధన చేసిన సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సావిత్రిబాయి 195వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. పేద విద్యార్థులు, మహిళలు కోసం నిరంతరం తపించిన సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూజారి వనజ, ఉపసర్పంచ్ వరిగడ్డి లోకేష్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు పూజారి సైదులు వార్డు సభ్యులు బాలెంల సురేష్ ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం గజ్జెల్లి రవి, బాలెంల పరుశరాములు, బండి సోమయ్య, గూడెపు బాబు, మరాఠీ సోమయ్య, నాగులపల్లి బీరప్ప, జి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.






## అడ్డగూడూరులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం

**అడ్డగూడూర్, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి , డ్రైనేజీలో ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు పంచాయతీ కార్యదర్శి నరేష్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### కాలం చెల్లిన వాహనాలను నడిపిస్తున్న ప్రైవేట్ పాఠశాలల

## యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**మోత్కూర, జనవరి 03 (వార్తా వేదిక సూర్య):**
జిల్లాలో ఉన్నట్టువంటి ప్రైవేట్ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలలో నడుపుతున్న వాహనాలు చాలావరకు 15 సంవత్సరాలు కాలపరిమితి చేసుకున్న వాహనాలను తిరిగి ఫీట్‌నెస్ చేసుకొని వాహనాలను నడిపిస్తున్న ఆయా పాఠశాల యాజమాన్యా




లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిఫెన్స్ వినియోదారుల హక్కుల సంఘం అధ్యక్షులు గుమిడేల్లి పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ఈ మేరకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మోత్కూరు కు వచ్చిన జిల్లా ఆర్. టి.ఓ. కు డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పరుశరాములు మాట్లాడుతూ 15 సంవత్సరాల కాలపరిమితి పూర్తి చేసుకున్న బస్సులకు ఏలాంటి అనుమతులు ఇవ్వకుండా ఆ స్థానంలో కొత్త బస్సులను నడిపేలా విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.


## నేడు మోత్కూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశం

**మోత్కూరు, జనవరి 03 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొండగడప బుజిలాపురం గ్రామాలతో పాటు 12 వార్డులలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశం ఈనెల 4న ఉదయం 11 గంటలకు స్థానిక ఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశానికి తుంగతుర్తి శాసనసభ్యులుమందుల సామేల్ హాజరౌతు న్నారని పార్టీ ముఖ్య కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ., యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అనుబంధ సంఘాలు సకాలంలో పాల్గొనాలని కోరారు.

## నిత్య దీపారాధన దాతను ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ

**యాదాద్రి, జనవరి 03 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి అతి చెరువులోనున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని శనివారం ఆరుద్ర నక్షత్రం పర్వదినాన్ని పునస్కరించుకొని రఘునాథపురం



వాస్తవ్యులు ఆలయ దాత ఆలయానికి నిత్య దీపారాధనకు నూనె సమర్పణ దాతలు, శ్రీ పొట్టబత్తిని మల్లికార్జున్ సతీ సమేతంగా ధనుర్మాసం సందర్భంగా శ్రీ స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నిత్య దీపారాధన కు నూనెను ఆలయ కమిటీ సభ్యుల భక్తుల సమక్షంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి గార్లకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు మల్లికార్జున్ గీత పుణ్య దంపతులను శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు మల్లికార్జున్ గీతా దంపతులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# కేంద్ర వీబీ జీ రామ్ జీ చట్టం పేదల హక్కులకు వ్యతిరేకంగా ఉంది

**తొర్రూర్, జనవరి 03 (వార్త వేదిక సూర్య):**
ఈమధ్యకాలంలోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు తొలగించి,అనేక సంవత్సరాల నుండి కొనసాగిస్తున్న మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి గాంధీ కుటుంబం మీద ఎంత కక్ష సాధింపు చర్య ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది.గతంలో 100 రోజులు పనికి నిధులు మొత్తం పూర్తిస్థాయిలో కేంద్రమే భరించేది, పని రోజుల 120 రోజులు పెంచి, కేంద్ర రాష్ట్ర నిధుల బరాయింపు 60 మరియు 40 అని చెప్పి,ప్రస్తుతం కేంద్రం 70% రాష్ట్రం 50% నిధులను భరాయించాలని దుర్మార్గమైన చట్టాలను తీసుకొస్తుంది. తెలంగాణ రాష్ట్రం గత ప్రభుత్వాల పాలన వల్ల అప్పుల ఊబిలో చిక్కుకుపోయిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ, తెచ్చిన కొత్త చట్టం ద్వారా పేదలు పని హక్కును కోల్పోతున్నారు. నిధుల పేరుతో కేంద్రం నాటకం ఆడుతుంది.ఆనాడు సోనియా గాంధీ ,గ్రామాల నుండి పట్టణాలకు వలసలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం ఉండాలని, పేదరికం నిరుద్యోగం నైపుణ్యంలో శ్రామిక వర్గాల దోపిడి అరికట్టాలని ఆలోచించి పేదలకు 2005 సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే,అన్ని వర్గాల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం 2006 ఫిబ్రవరి 2న అమలులోకి వచ్చింది.గత 20



సంవత్సరాలు ఈ పథకం ద్వారా 90% ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధి పొందిన వారు ఉన్నారు. ఈరోజు కేంద్రం కుట్రకు పాల్పడుతుంది. ఇలాంటి నీచమైన కుట్రలకు చర్యలకు పాల్పడితే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రానికి సరైన బుద్ధి చెప్తారు,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సంవత్సరం మొత్తం కొనసాగించి వ్యవసాయానికి అనుసంధానం చేయాలి,గతంలో ఉన్న పనుల జాబితాను యదావిధంగా కొనసాగించాలి,పథకంలో మహాత్మా గాంధీ పేరును కొనసాగించి పాత చట్టాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్ డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల భవిష్యత్తు ఉద్యమాలు తప్పవని హెచ్చ రించారు.



### గ్రామాల అభివృద్ధి కోసం

# ప్రతి సర్పంచ్ కృషి చేయాలి

**ప్రతి గ్రామంలో చెత్తాచెదారం లేకుండా క్లీన్‌గా ఉండే విధంగా కృషి చేయాలి**

**ప్రతి గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**గ్రామాన్ని చూస్తే గ్రామ సర్పంచ్ చేసిన అభివృద్ధి గుర్తుకు రావాలి**

**మహేశ్వరం నూతన గ్రామ సర్పంచులను సన్మానించిన మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి**

**మహేశ్వరం, జనవరి 03 (వార్త వేదిక సూర్య):**
గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి సర్పంచ్ కృషి చేయాలని మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి, అన్నారు. శనివారం నాడు మహేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో మహేశ్వరంలో ఇటీవల గెలిచిన నూతన సర్పంచులను మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి, శాలువతో సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించారు. అందరి అధికారులతో సర్పంచ్ల పరిచయ కార్యక్రమం అనంతరం ఎంపీడీవో ఎంపీడీవో శైలజ రెడ్డి, మాట్లాడుతూ గ్రామాలను చూస్తే సర్పంచులు చేసిన అభివృద్ధి గుర్తుకు రావాలని గ్రామాలలో మౌలిక వసతులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని సర్పంచ్లకు సూచించారు. గ్రామాలలో చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అవి చేయకపోతే పెద్ద సమస్యలుగా మారి ఇబ్బందులు తలెత్తుతాయని సమస్యకు డబ్బుతో చూడకుండా సమస్యలు పరిష్కారం చేసే విధంగా చూడాలని అలాగే గ్రామాలలో చెట్లు నాటించడం వాటర్ ఇలా అనేక చిన్న చిన్న సమస్యలపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో సూచించారు. గ్రామ పంచాయతీ విధులు నిధులు ఇలా అనేక అంశాలపై కొత్త సర్పంచులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అదేవిధంగా ఉన్న గ్రామ కార్యదర్శులు వారికి సూచన సలహాలు ఇస్తారని ఎంపీడీవో శైలజ రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో చెత్తాచెదారం లేకుండా క్లీన్ గా ఉండే విధంగా చూడాలని అదేవిధంగా డ్రైనేజ్ సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని ఆదర్శవంతం గ్రామాలు తీర్చిదిద్దంగా ప్రతి సర్పంచ్ నిత్యం పనిచేయాల్సిన అవసరం ఉంటుందని ఎంపీడీవో సూచించారు.

కార్యక్రమంలో మహేశ్వరం పిడిఓ శైలజ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో అప్పలనాయుడు, మహేశ్వరంలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు గ్రామ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.





### శారద నగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనం

# మొదటి అంతస్తు ప్రారంభోత్సవం


**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, జనవరి 03(వార్త వేదిక సూర్య):**
హయత్ నగర్ శారద నగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనం మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు మాట్లాడుతూ గౌరవ సుధీర్ రెడ్డి గారి చొరవ వల్ల మొదటి అంతస్తు ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది అని గుర్తు చేశారు. వారు దాదాపు 90 లక్షల రూపాయలు ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. అలాగే ఇందులో సీనియర్ సిటీజన్ల వారికి కూడా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభి.వృద్ధికి ఎప్పుడు నా వంతు సహాయసహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. అలాగే ఈ అదనపు అంతస్తు నందు కూర్చోవడానికి సరిపడ కుర్చీలు, అదనపు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్, అంజలి, గుత్తా లక్ష్మణ్ రెడ్డి, దీపావళి శ్రావణ్, దీపావళి శ్రీకాంత్, గుజ్జ జగన్మోహన్, సందీప్, రాకేశ్, సత్తి రెడ్డి, చంద్రారెడ్డి మరియు కాలనీ అధ్యక్షులు సామ వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి కేఎల్ఎన్ రావు ఉపాధ్యక్షులు సుధాకర్ సుబ్బారెడ్డి కోశాధికారి రాజశేఖర్ ఇందిర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దాచారంలో కోతుల పట్టివేత

**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** మండలంలోని దాచారం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కర్నే జ్యోతి శనివారం నాడు కోతులను పట్టించారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉండటంతో పాటు ఇండ్లలో స్వైర్య విహారాలు చేస్తుండడంతో గ్రామస్తులు నూతన సర్పంచ్ జ్యోతి దృష్టికి తీసుకుపోవడంతో ఈ మేరకు శనివారం కోతులను పట్టించడంతో గ్రామస్తులు సర్పంచ్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు..






## అక్షర హైస్కూల్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**దంతాలపల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం లోని అక్షర హై స్కూల్‌లో సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకొని, మహిళ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ సింగారపు యాకయ్య మట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మరియు సామాజిక సంస్కర్త. ఆమె మహిళల విద్య మరియు హక్కుల కోసం పోరాడారు. సావిత్రి బాయి పూలే ఆదర్శాలను అనుసరించి, మహిళ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన చేయడంలో ముందు వరుసలో ఉన్నారు అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్, కో-ఆర్డినేటర్ సింగారపు భవాని మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**ఎల్ బి నగర్, జనవరి 03(వార్త వేదిక సూర్య):**
క్రాంతి జ్యోతి సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా శనివారం ఉదయం మన్సూరాబాద్ సహారా రోడ్డులో పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న



రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చామకూర రాజు, పోచబోయిన జగదీశ్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, బాలరాజు గౌడ్, కె వి గౌడ్, రాజశేఖర్ మేడిగ శ్రీధర్, శనిగరపు స్వామి, ప్రవీణ్ రెడ్డి, నగేష్ యాదవ్, వనమా ఆనంద్ తదితరులున్నారు.

## విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గణేష్ డిమాండ్**

**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):**
ఫీజు రియంబర్స్ మెంట్ సకాలంలో రాలేదని బీటెక్ పూర్తిచేసిన నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా త్రీవ ఇబ్బందులకు గురిచేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బుషిపాక



గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఇబ్బంది ఇబ్బందులను గురిచేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలపై శనివారం నాడు హైదరాబాద్ లోని ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి"కి బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కన్వీనర్ కోటాలో అడ్మిషన్ పొందిన పేద విద్యార్థిని విద్యార్థులకు చదువులు పూర్తయినప్పటికీ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధిస్తున్న ఆయా కళాశాల యాజమాన్యాలు తమ వైఖరి మార్చుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

### శబరిమలై బయల్దేరిన

## అయ్యప్ప స్వాములు...


**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని దాచారం గ్రామానికి చెందిన అయ్యప్ప అయ్యప్ప మాల ధరించి 41 రోజులు ఎంతో ప్రతిష్టాత్మకంగా అయ్యప్ప పూజలు నిర్వహించి శనివారం నాడు స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అయ్యప్ప మహా పడిపూజలు నిర్వహించి... అనంతరం ఇరుముడి కట్టుకొని శబరిమలై బయలుదేరారు. ఈ



సందర్భంగా మోత్కూరుకు చెందిన రామలింగయ్య స్వామి, అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టి శబరి వెళ్లి క్షేమంగా స్వగ్రామానికి తిరిగి రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు జాలఅశోక్, అండెం రాజిరెడ్డి, కమ్మంపాటి సోమయ్య , చిల్లర పర్వతాలు, ముక్కమూల మహేష్, సూరారం నర్సయ్య, ఆండెం రాంరెడ్డి,అంతటి నరేందర్,బీమనబోయినఅనిల్, బీమనబోయిన నవీన్, చింతల శ్రీధర్ రెడ్డి, సివిల్ స్వాములు అండెం రఘుపతి రెడ్డి, మాదిరెడ్డి శ్రీధర్ రెడ్డి,సూరారం సైదులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## సావిత్రిబాయి పూలే జయంతి శుభాకాంక్షలు

**రాచకొండ రమేష్ గౌడ్ కేతేపల్లి యూత్ కాంగ్రెస్ లీడర్**

**నల్లగొండ,జనవరి 03(వార్త వేదిక సూర్య):** నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కేతేపల్లి యూత్ కాంగ్రెస్ లీడర్ రాచకొండ రమేష్ గౌడ్ పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త ,రచయిత్రి, బాలిక విద్యకు మార్గదర్శకురాలు, కులమత భేదాలకు



వ్యతిరేకి అయిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్స్ డేగా జరుపుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. స్త్రీ జాతి ఆణిముత్యం ఆమె కరుడుగట్టిన రాచరిక వ్యవస్థలో స్త్రీలు ఇంట్లో నుండి బయటకు వెళ్లకుండా పరదా వ్యవస్థకు అంకితమైన వేల అలాంటి వ్యక్తుల కబంధహస్తాల నుండి స్త్రీ జాతికి విముక్తి కల్పించి, స్త్రీలకు స్వేచ్ఛ ,స్వాతంత్రాలు ప్రసాదించిన మహాసంకల్పి మాతృమూర్తి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. వేల సంవత్సరాలుగా భారత స్త్రీ కి విద్య అందుబాటులో లేని కాలం నుండి విద్య విజ్ఞాన జ్యోతిని స్త్రీ జాతికి ప్రసాదించిన సాహసనారి సావిత్రిబాయి. ఆమె ఆశయాలకు ఆదర్శాలకు అనుగుణంగా నేటి స్త్రీలు విద్యను ప్రధాన ఆయుధంగా ఎంచుకొని అన్ని రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ పూలే, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, విద్యకు పెద్దపీట వేస్తూ స్త్రీలకు అన్ని రంగాల్లో ఎక్కువ అవకాశాలు కల్పిస్తూ వస్తుందని ఆయన అన్నారు.

## సూర్యాపేట మహిళా పాలిటెక్నిక్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నల్లగొండ, జనవరి 3 (వార్తా వేదిక సూర్య):** సూర్యాపేట మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సుజాత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ, మహిళల విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భారతదేశపు తొలి మహిళా



ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి రోజును తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించడం మహిళా ఉపాధ్యాయులకు గర్వకారణమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ఎస్సీ, ఎస్టీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మీసాల సైదులు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్స్ డే గా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలలు, బాలికల హాస్టళ్లకు సావిత్రిబాయి పూలే పేరు పెట్టి ఆమెకు తగిన గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పిట్టల నరసింహ, వజ్రయ్య, రంజయ్య, వివిధ విభాగాల హెడ్‌లు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సామాజిక చైతన్యం కోసమే సావిత్రిబాయి పూలే మహిళ లోకానికి విద్యను అందించడం అభినందనీయం..

**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** మహిళలు చదువుకుంటేనే సామాజిక చైతన్యం వస్తుందని సావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసమే జీవితాన్ని అంకితం చేశారని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ, జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే తన చిన్నతనంలోనే ముందుచూపు ఆలోచనతో 18వ శతాబ్దంలోనే దేశంలో ఉన్న మహిళలను







చైతన్యం తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు డి.మంజుల,వి.కవిత,ఎం.జయశ్రీ ఎస్.విమలమ్మ ,వై.కవిత కె.రేవతి, ఆర్.ప్రణతి షీలాబీ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఇండ్ల రాంప్రసాద్ తొర్ర ఉప్పలయ్య, కే.శ్రీనివాస్, సుధీర్ కుమార్, బత్తిని రామకృష్ణ, ఏ..వెంకటాచారి రవీందర్ రెడ్డి, జినుకల .ప్రవీణ్, జె.రవికుమార్, ఆర్.వెంకటాచారి, బి.లింగయ్య మేకల శశికుమార్, ఇ.శంకర్ ఎం. వెంకటేశ్వర్లు ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూరు, జనవరి 3 (వార్తా వేదిక సూర్య):** దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం కల్పించిందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వామపక్షాల మద్దతు తో 2005లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో పేదల పొట్ట కొట్టే విధంగా వీబీజీ రామ్ జీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు.




విద్యుత్ సవరణ బిల్లు పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజలకు భారం పడే విధంగా కొత్త చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకరావడాన్ని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. రైతు, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్త ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సమావేశాలు, కరపత్రం ప్రచారం చేసి, ప్రచారజీపు జాతాల ద్వారా ప్రజలను చైతన్య చేస్తామని వారు తెలిపారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, కంచర్ల రవి, యాదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం..

**- నేర్మట సర్పంచ్ నారపాక వసంత ధనయ్య**

**చండూరు, జనవరి 3 (వార్తా వేదిక సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికల ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని దశలవారీగా నెరవేరుస్తామని నేర్మట సర్పంచ్ నారపాక వసంత ధనయ్య, ఉప సర్పంచ్ నందికొండ మమత వెంకటరమణారెడ్డి అన్నారు.శనివారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల నమ్మకముతో మమ్మల్ని గ్రామ సర్పంచ్‌గా, ఉప సర్పంచ్‌గా గెలిపించారన్నారు. పార్టీలక తీతంగా మా గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటామని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా ఉన్నప్పుడు ఈ వాటర్ ప్లాంట్‌ను ఎంపీ నిధుల నుండి నిర్మించారని కొన్ని కారణాల వలన



ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించ లేదని, కానీ ప్రజల హామీ మేరకు ఈ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. గ్రామంలోని ఏ వార్డులోనైనా సమస్యలు ఉంటే దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తామని వారు ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. అనంతరం ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించడంతో గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ కు, ఉప సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నూతన వార్డు మెంబర్లు జెర్రిపోతుల ధనంజయ, నారాపాక దశరథ, బండమీది వెంకటయ్య, బురకల రాజకుమార్, బుర్కల వసంత సైదులు, బల్లెం కవిత స్వామి, దోమల బిక్షమయ్య, ఈరటి సైదులు, ఓర్సు రోహిణి, గ్రామ ప్రజలునందికొండ వెంకటరెడ్డి, గాలెంక కృష్ణయ్య, బురకల శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గుంటో జు కిషోర్, బండమీది యాదయ్య,బురుకల యాదయ్య గౌడ్, బొడ్డుపల్లి సైదులు, నాగిళ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లతో డ్రైవింగ్ అంతంత్య ప్రమాదకరం

**- జిల్లా ఆర్టీఓ ఆర్టీఓ ఆనంద్ శ్యాం ప్రసాద్**

**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** మైనర్లకు ఎవరైనా వాహనాలు ఇస్తే కఠినమైన చర్యలు తప్పవని జిల్లా ఆర్టీఓ ఆనంద్ శ్యాం ప్రసాద్ హెచ్చరించారు. శనివారంనాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పిల్లలకు వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ఉన్న ప్రేమతో వాహనాలు ఇస్తున్నారని, కానీ అదే ప్రేమ వారి పాలిట శాపంగా మారుతుందన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు మానసిక పరిపక్వత తక్కువగా ఉంటుందని, అత్యవసర సమయాలల్లో వాహనాన్ని నియంత్రించలేక ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు.. మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులకు, వాహన యజమానులకు భారీ జరిమానాతో పాటు మూడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని గుర్తుచేశారు. దీంతో పాటు మైనర్ల వాహనం కూడా రిజిస్ట్రేషన్‌ను రద్దు





చేస్తామన్నారు. ఆర్టీవో నిబంధనలు ఉల్లంఘించిన మైనర్లకు 25 ఏళ్లు నిండే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందే అర్హత ఉండదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉండటం విచారకరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడంతోపాటు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టును పెట్టుకోవాలని కోరారు. పాఠశాల యాజమాన్యాలు కూడా విద్యార్థులు వాహనాలతో పాఠశాలలకు రాకుండా కఠిన నియమాలు అమలు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత అనేది ఒక సామాజిక బాధ్యతని ఉపాధ్యాయులకు తెలిపారు.. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు రోడ్డు భద్రత విషయాలపై తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

అనంతరం విద్యార్థులచే భద్రత నియమాలు పాటిస్తామని ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాభారతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు

**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** భారతదేశపు మొదటి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా స్థానిక గ్రంథాలయ ఆవరణలో ప్రజాభారతి సాహితి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి . పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు ఏ.భవాని ,ఎం.డి.సఫియా, కె.లావణ్యలను ప్రజాభారతి సాహితీ సంస్కృతి సేవాసంస్థ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంస్థ అధ్యక్షులు బోళ్ల హన్మంత్ మాట్లాడుతూ మహిళల విద్య కోసం సావిత్రిబాయి తన జీవితాన్ని అంకితం చేశారని ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరూ సామాజిక చైతన్యం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ పూర్వ అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు, కంబోజు మహేంద్ర, టి.ఉప్పలయ్య ,ప్రధాన కార్యదర్శులు తొగిటి మనోహరాచారి, మర్రి జయశ్రీ, ఉపాధ్యక్షులు ఇ.రాంప్రసాద్ సభ్యులు గాదె వెంకటేశ్వర్లు మోత్కూరి సుజాత ,సజ్జనం మనోహర్ , గ్రంథాలయ పాలకుడు బాబుచారి తదితరులు పాల్గొన్నారు.





**పాటిమాట్ల జడ్పీ హైస్కూల్‌లో...**

మండలంలో పాటిమాట్ల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశానికి మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయులైన సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల మహిళా ఉపాధ్యాయులకే కవిత కే కృష్ణవేణిలను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ రమ, విజయ్ రెడ్డి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కురిమేటి అనిత, ఉపాధ్యాయులు దర్శనం వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు, చిరుమర్తి యాదయ్య, ఎం లింగమల్లు, బి మల్లయ్య ,కే కవిత, తిరుపతి, కే కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** దేశంలో అనేకమంది మహిళలకు విద్యా బోధన చేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల శాఖ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన చిన్నతనంలో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే ద్వారా చదువు నేర్చుకొని 1848 లోనే మహిళలు అంటరానితనానికి, వివక్షకు గురి కాకుండా పూణేలో ఓ పాఠశాలను నెలకొల్పి అనేకమంది మహిళలకు ఉచిత విద్యను అందించారని పేర్కొన్నారు. మహిళల కోసం నిరంతరం కృషి చేసిన భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, బిరుదు శ్రీనివాస్, ముత్తినేని తిరుమలేష్, కృష్ణ వారాల సందీప్, కృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య వారోత్సవాలు

**మోత్కూరు, జనవరి 03 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని అన్ని గ్రామాలల్లో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి శ్రమదానం నిర్వహించారు. గ్రామాలల్లోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛతపై నిరంతర అవగాహనతోనే ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. పాలడుగు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) పైళ్ల జనార్దన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్, ఉప సర్పంచ్ ధడిపల్లి సైదులు,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొత్త ఏడాది(2026) 5 రికార్డులు ఊరిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్.. కేవలం వన్డే ఫార్మాట్‌తో పాటు ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. తనకు అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో పాత కోహ్లీలా చెలరిగిన అతను.. సౌతాఫ్రికాపై రెండు శతకాలు, ఒక అజేయ హాఫ్ సెంచరీతో గతేడాదిని ఘనంగా ముగించాడు. అదే జోరును కొత్త ఏడాదిలోనూ కొనసాగిస్తే.. 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్నాడు. ఈ ఏడాది మార్చి చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ 9 వేల పరుగుల మైలురాయి అందుకోనున్నాడు. ప్రస్తుతం అతను 259 ఇన్నింగ్స్‌ల్లో 8661 పరుగులతో ఉన్నాడు. మరో 339 పరుగులు చేస్తే ఈ రికార్డ్ కోహ్లీ వశం కానుంది. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతేకాకుండా ఒక్క ఫ్రాంచైజీ తరఫునే ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా నిలవనున్నాడు. గత మూడు సీజన్లలో 600 ప్లస్ రన్స్ చేసిన కోహ్లీ.. ఈ రికార్డ్ నమోదు చేయడం పెద్ద కష్టమేం కాదు. కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.ఐపీఎల్‌లో 300 సిక్సర్ల మార్కును చేరుకోవడానికి కోహ్లీ కేవలం 9 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 9 సిక్సర్లు బాదితే.. కోహ్లీ పేరిట ఈ రికార్డ్ నమోదు కానుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన మూడో బ్యాటర్‌గా కోహ్లీ నిలవనున్నాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్(357), రోహిత్ శర్మ(302) విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు.అంతర్జాతీయ వన్డేల్లో 15 వేల పరుగుల మైలురాయికి విరాట్ కోహ్లీ 443 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 296 ఇన్నింగ్స్‌ల్లో 14557 పరుగులు చేశాడు. మరో 443 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 15 వేల పరుగుల మైలు రాయి అందుకున్న ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఓవరాల్‌గా రెండో ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌ల్లో 18426 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సంగక్కర రికార్డ్‌ను బద్దలు కొట్టేందుకు కోహ్లీ 42 పరుగుల దూరంలో నిలిచాడు. మరో 42 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. సంగక్కర మూడు ఫార్మాట్లలో కలిసి 28,016 పరుగులు చేయగా.. 623 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 27,975 రన్స్ చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే అప్‌కమింగ్ వన్డే సిరీస్‌లో ఈ రికార్డ్ బద్దలయ్యే అవకాశం ఉంది. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా కూడా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 150 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డ్ అందుకోనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 145 అర్ధ శతకాలతో ఉన్నాడు. మరో 5 హాఫ్ సెంచరీలు బాదితే ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 164 అగ్రస్థానంలో ఉన్నాడు. సెంచరీలను కలిపి లెక్కిస్తే కోహ్లీ 229 సార్లు 50+ రన్స్ చేయగా.. సచిన్ టెండూల్కర్ 264 సార్లు 50 ప్లస్ రన్స్ సాధించాడు.



# కోహ్లీ పేరిట 5 రికార్డులు



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొత్త ఏడాది(2026) 5 రికార్డులు ఊరిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్.. కేవలం వన్డే ఫార్మాట్‌తో పాటు ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. తనకు అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో పాత కోహ్లీలా చెలరిగిన అతను.. సౌతాఫ్రికాపై రెండు శతకాలు, ఒక అజేయ హాఫ్ సెంచరీతో గతేడాదిని ఘనంగా ముగించాడు. అదే జోరును కొత్త ఏడాదిలోనూ కొనసాగిస్తే.. 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్నాడు.


## అర్జున్ అచ్చం తండ్రిలాగే

### యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు!

టీమిండియా లెజెండరీ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గురించి భారత మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అర్జున్ టెండూల్కర్‌లో అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యం ఉందని, అతను బౌలింగ్‌పై కంటే బ్యాటింగ్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని యోగ్‌రాజ్ సూచించారు. అర్జున్ బ్యాటింగ్ శైలిని స్వయంగా సచిన్ టెండూల్కర్‌తో పోల్చడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ కేవలం బౌలర్ మాత్రమే కాదని, అతను ఒక క్వాలిటీ బ్యాటర్ అని కొనియాడారు. “అర్జున్ టెండూల్కర్ అచ్చం తన తండ్రి సచిన్ లాగే బ్యాటింగ్ చేస్తాడు. అతనిలో నాణ్యమైన బ్యాటింగ్ నైపుణ్యాలు ఉన్నాయి. ప్రజలు అతన్ని కేవలం బౌలర్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి అతను బ్యాటింగ్‌పై



శ్రద్ధ పెడితే ప్రపంచ స్థాయి బ్యాటర్ అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయి” అని యోగ్‌రాజ్ వ్యాఖ్యానించారు.అర్జున్ టెండూల్కర్ సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని యోగ్‌రాజ్ సింగ్ అన్నారు. “అర్జున్‌ను గనుక నా దగ్గరకు పంపిస్తే, కేవలం ఆరు నెలల్లోనే అతనిని ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా తీర్చిదిద్దుతాను. అతని బ్యాటింగ్ పవర్ ఏంటో చాలా మందికి తెలియదు. అతను నాతో కేవలం 12 రోజులు ఉన్నప్పుడు నేను శిక్షణ ఇచ్చాను, ఆ తర్వాతే అతను రంజీ అరంగేట్రంలోనే సెంచరీ బాదాడు. ఆ సెంచరీ అతని బ్యాటింగ్ సత్తాకు నిదర్శనం” అని యోగ్‌రాజ్ గుర్తు చేశారు.అర్జున్ ప్రస్తుతం బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడు. దీనిపై యోగ్‌రాజ్ అసహనం వ్యక్తం చేశారు. “అతను బౌలింగ్ చేస్తూ తన విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నాడు. సచిన్ మరియు యువరాజ్ కలిసి అర్జున్‌ను నా దగ్గరకు పంపినప్పుడు, నేను అతని బ్యాటింగ్ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత మంచి బ్యాటర్‌ను ఎందుకు బౌలింగ్‌లో వాడుతున్నారు అనిపించింది. అతను బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా మారితే టీమ్ ఇండియాకు కూడా పెద్ద ఆస్తి అవుతాడు” అని పేర్కొన్నారు. ప్రస్తుతం అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌లో గోవా తరపున ఆడుతూ నిలకడగా రాణించే ప్రయత్నం చేస్తున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ నాటికి తన బ్యాటింగ్ మెరుగుపరుచుకుని, తండ్రి వారసత్వాన్ని ఘనంగా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. యోగ్‌రాజ్ సింగ్ వంటి కఠినమైన కోచ్ నుండి వచ్చిన ఈ ప్రశంసలు అర్జున్ ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంది. క్రికెట్ గాడ్ కొడుకుగా ఒత్తిడిని ఎదుర్కొంటున్న అర్జున్, యోగ్‌రాజ్ సింగ్ చెప్పినట్లుగా బ్యాటింగ్‌లో రాణించి మరో ‘టెండూల్కర్’ శకాన్ని పునరావృతం చేస్తారో లేదో వేచి చూడాలి.

## ఆగస్టు, సెప్టెంబర్‌లో భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటన

### ధృవీకరించిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు

బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భారత్‌లో ఆగ్రహ జ్వాలాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ తరహాలోనే బంగ్లాదేశ్‌తోనూ ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు.. భారత పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆగస్టు సెప్టెంబర్‌లో ఈ పర్యటన ఉంటుందని తెలిపింది. వాస్తవానికి గతేడాదే భారత్.. బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ ఆ దేశంలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ సిరీస్‌ను బీసీబీ వాయిదా వేసింది. షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వ కూలిన తర్వాత బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చెలరేగిన సంగతి తెలిసిందే. దాంతో గతేడాది ఆగస్టులో జరగాల్సిన భారత్, బంగ్లాదేశ్ సిరీస్‌లు వాయిదా పడ్డాయి.తాజా షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ఆగస్టు 28న బంగ్లాదేశ్ చేరుకుంటుంది. ఈ పర్యటనలో బంగ్లాదేశ్‌తో భారత్ మూడు వన్డేలతో పాటు మూడు టీ20ల సిరీస్‌ను ఆడనుంది. బీసీబీ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 1, 3, 6 తేదీల్లో మూడు వన్డేలు, సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో టీ20 సిరీస్ జరగనుంది. భారత పర్యటనతో పాటు పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లతో ద్వైపాక్షిక సిరీస్‌ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది.‘ఈ షెడ్యూల్ బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రికెట్ గొప్ప సీజన్‌ను పునరుద్ధరించనుంది. ఇది దేశ అభిమానులకు స్థానికంగా అంతర్జాతీయ క్రికెట్‌ను చూసే అవకాశాన్ని కల్పిస్తుంది. మ్యాచ్ వేదికల వివరాలను త్వరలో ప్రకటిస్తాం.’అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ ప్రకటనలో పేర్కొంది. అయితే భారత బంగ్లా పర్యటన కూడా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం బంగ్లాదేశ్‌పై భారత పౌరులు ఆగ్రహంగా ఉన్నారు.




## ఆసీస్ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా రిటైర్మెంట్

ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు మ్యాచే తన చివరిదని 39 ఏళ్ల



ఖవాజా వెల్లడించాడు. 2011లో ఆస్ట్రేలియా టెస్టు జట్టుకు ఎంపికైన ఖవాజా తన కెరీర్‌లో 87 టెస్టులు, 40 వన్డేలు, 9 టీ20ల్లో మొత్తం 8001 పరుగులు చేశాడు. టెస్టుల్లో 16 శతకాలు చేశాడు. ఇదిలా ఉండగా ఈ నెల 4న సిడ్నీ వేదికగా చివరి టెస్టు ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉస్మాన్ ఖవాజా క్రికెట్ కెరీర్‌లో తాను ఎదుర్కొన్న జాతి వివక్ష గురించి వివరించాడు. తాను నల్లజాతి క్రికెటర్‌నని, ఆస్ట్రేలియా తరఫున క్రికెట్ ఆడలేనని చాలా మంది అన్నారని ఖవాజా తెలిపాడు. కానీ తాను దాన్ని సాధించి చూపించానని, అది తనకెంతో ఆనందాన్ని తెచ్చిపెట్టిందన్నాడు. అందుకు తనకు చాలా గర్వంగా కూడా ఉందని పేర్కొన్నాడు. మరోవైపు జట్టులోని కొంతమంది సభ్యులు, మీడియా వారు తనతో వివక్షపూరితంగా వ్యవహరించేవారని ఉస్మాన్ ఖవాజా చెప్పాడు. జట్టులోని ఇతర ఆటగాళ్లు గాయపడితే వారిని అయ్యో పాపం అనేవారని, వారి పట్ల సానుభూతి చూపించేవారని ఉస్మాన్ తెలిపాడు. కానీ తన విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉండేదన్నాడు. తాను గాయపడితే తనదే తప్పన్నట్లుగా భావించేవారని పేర్కొన్నాడు. అంతేకాదు తనకు వెన్నునొప్పి వచ్చిన సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పాడు. అయితే ఈ విషయాల్లో తాను ఎక్కువ బాధను అనుభవించానని ఉస్మాన్ ఖవాజా తెలిపాడు. ఇతర క్రికెటర్లు తప్ప తాగి గాయపడినా వారిని ఒక్క మాట కూడా



అనేవారు కాదని, అదే తన విషయంలో వేరే విధంగా ప్రవర్తించేవారని అన్నారు. మరోవైపు క్రికెట్‌పై తనకున్న అంకితభావం, నిబద్ధతను శంకించారని, తన సన్నద్ధతను ప్రశ్నించారని ఉస్మాన్ వాపోయాడు. తాను ఎప్పుడూ కొంచెం భిన్నంగానే ఉన్నానని, ఇప్పటివరకు కూడా అలాగే ఉన్నానని ఖవాజా అన్నాడు. అదే విధంగా తాను కలర్ ఫుల్ క్రికెటర్‌నని చెప్పాడు. ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టు తనకు గర్వకారణం, ఆనందదాయకమని చెప్పాడు. క్రికెట్ వెలుపలి సమస్యల గురించి మాట్లాడటం తనను బహిర్గతం చేస్తుందని చెప్పాడు.పాకిస్థాన్‌లో జన్మించిన ఉస్మాన్ ఖవాజా ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించిన మొదటి ముస్లిం క్రికెటర్‌గా నిలిచాడు. క్రమంగా జాతీయ జట్టులో ప్రధాన ఆటగాడిగా మారాడు. అలా అతని క్రికెట్ కెరీర్ చాలా అరుదుగా సరళంగా సాగింది. మొదట కెరీర్ ప్రారంభంలో జట్టుకు ఎంపిక విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత మెల్లమెల్లగా ఓపెనర్‌గా స్థానం దక్కించుకున్నాడు. 2023లో ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజేత జట్టులో భాగమయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో, స్టీవ్ స్మిత్ జట్టుకు దూరమై మళ్లీ వచ్చాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో 82 పరుగులు చేశాడు. అంతేకాదు 2025లో అతడు 18 ఇన్నింగ్స్‌ల్లో 614 పరుగులు చేశాడు. ఆ సంవత్సరం ప్రారంభంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఉస్మాన్ ఖవాజా 232 పరుగులు చేశాడు. ఇదిలా ఉండగా ఖవాజా తన కెరీర్‌లో ఇప్పటివరకు 87 టెస్ట్‌లు, 40 వన్డేలు, 9 టీ20లు ఆడాడు. మొత్తంగా 8,001 అంతర్జాతీయ పరుగులు చేశాడు. అంతకుముందు, ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా యాషెస్ సిరీస్‌లో భాగంగా త్వరలో జరగనున్న అయిదో టెస్ట్ మ్యాచ్ తర్వాత రిటైరవుతాడని ఆసీస్ మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ అన్నాడు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## మన శంకరవరప్రసాద్ గారు
# పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఇప్పటికే పాటలను విడుదల చేసిన చిత్రయూనిట్.. జనవరి 4న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఈ సినిమా విడుదలకు ఇంకా 9 రోజులు ఉందని తెలుపుతూ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో చిరంజీవితో పాటు అమృతం ఫేమ్ హర్షవర్ధన్, హీరోయిన్ కేథరిన్, అభినవ్ గోమఠం ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శు భాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం తిరుపతి, నెల్లూరు, విశాఖ, హైదరాబాద్, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్, బెంగళూరుల్లో జరగనుంది. వీటిలోని కొన్ని వేదికల్లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. తిరుపతిలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీని రన్‌టైమ్ 2 నిమిషాల 30 సెకన్లుగా అనిల్ రావిపూడి తెలిపారు.

# సంయుక్త మీనన్.. ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.



**విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిల కాంబో**

# గాంధీ టాక్స్.. మూకీ డ్రామా

భారతీయ చలనచిత్ర తెరపై దశాబ్దాల తర్వాత మళ్ళీ ఒక అద్భుత ప్రయోగం ఆవిష్కృతం కాబోతోంది. అప్పట్లో కమల్ హాసన్ నటించిన 'పుష్పక విమానం' వంటి మూకీ సినిమా ప్రేక్షకులను ఏ విధంగా మంత్రముగ్ధులను చేసిందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత, అదే స్థాయిలో భావోద్వేగాలను పండించడానికి 'గాంధీ టాక్స్' అనే మూకీ డ్రామా సిద్ధమైంది. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించబోతున్నారు. ఈ సినిమాలో మాటలు లేకపోయినా, కేవలం నటీనటుల హావభావాలు మరియు సంగీతంతోనే కథను ప్రేక్షకుల హృదయాలకు చేరువ చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ 'జీ స్టూడియోస్' ఈ చిత్రాన్ని గాంధీజీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇది మూకీ సినిమా అయినప్పటికీ.. తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ మరియు మలయాళ భాషల్లో టైటిల్ కార్డులు, ప్రమోషన్లతో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిలతో పాటు అందాల నటి అదితి రావు హైదరి, మరాఠీ నటుడు సిద్దార్థ్ జాదవ్ కీలక పాత్రల్లో నటించారు. మాటలు లేని ఈ సినిమాలో సంగీతమే ప్రాణం. అందుకే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత, మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ అద్భుతమైన స్వరాలను అందిస్తున్నాడు. కిషోర్ పి. బేలేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఉమేష్ కుమార్ బన్సల్, రాజేష్ కేజ్రీవాల్, మీరా చోప్రా, కిషోర్ పాండురంగ్ బేలేకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.





# రజనీతో కమల్ మూవీ
## డైరెక్టర్‌గా శిబి చక్రవర్తి

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది. కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.



ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలు కావాలనుకుని ఇండస్ట్రీకి వచ్చి దర్శకులుగా స్థిరపడినవారు ఉన్నట్లే, దర్శకత్వ రంగంలోకి వచ్చి హీరోలుగా మారిన ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి తర్వాత హీరోలుగా సక్సెస్ సాధించారు. మరోవైపు కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు కూడా హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న ప్రశ్న తరచూ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. ఆయన స్టేజ్‌పై మాట్లాడే తీరు, కామెడీ టైమింగ్, మాస్ పల్స్ చూసి 'హీరో మెటీరియల్' అంటూ


# నటనపై ఆసక్తి లేదు..
## - అనిల్ రావిపూడి

అభిమానులు కామెంట్స్ చేయడం కొత్త కాదు. అయితే ఈ విషయంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని అడిగినప్పుడు అనిల్ రావిపూడి చాలా మెచ్యూర్డ్‌గా స్పందించారు. మనమొక క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు పక్కదారి పట్టించడానికి ఇలాంటి ప్రలోభాలు వస్తాయి. వాటికి లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం. అందుకే ఆ ట్రాప్‌లో నేను పడను. నాకు హీరోగా మారాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. డైరెక్షన్‌పైనే పూర్తి దృష్టి పెడతాను అని ఆయన స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తుంది. టాలీవుడ్‌లో దర్శకుడు రాజమౌళి తర్వాత ఫెయిల్యూర్ లేని ట్రాక్ రికార్డ్ ఉన్న డైరెక్టర్‌గా అనిల్ రావిపూడికి మంచి పేరు ఉంది. ఆ రికార్డును కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, నటన వైపు వెళ్లి ఫోకస్ డైవర్ట్ చేయాలనే ఆలోచన తనకు లేదని ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి పూర్తిగా మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపైనే దృష్టి పెట్టారు.

## చైతన్యరావు దిల్ దియా
# మూవీ పోస్టర్ విడుదల

కీడా కోలా, ఘాటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో చైతన్య రావు ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఆయన కథానాయకుడిగా దర్శకుడు కె. క్రాంతి మాధవ్ కాంబినేషన్‌లో ఒక నూతన చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు 'దిల్ దియా' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, 'ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చైతన్య సోఫాలో నగ్నంగా కూర్చోవడం చాలా విభిన్నంగా అనిపిస్తుంది. ఈ సినిమా థీమ్‌ను ప్రతిబింబించేలా ఫస్ట్ లుక్ ఉండటంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

చైతన్య రావు ఈ సినిమాలో గత చిత్రాల కంటే భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటం విశేషం. శ్రియాస్ చిత్రాస్, ఎ.పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. క్రాంతి మాధవ్ మార్క్ ఎమోషన్స్, చైతన్య రావు నటన ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ మరియు విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**